# సూర్య

ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

శనివారం,10 ఫిబ్రవరి 2024




## వ్యక్తిగత శుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

### – జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** వ్యక్తిగత శుభ్రతతోనే పరిపూర్ణ ఆరోగ్యం సొంతమవుతుందని క్రమశిక్షణతోనే అది సాధ్యమని జిల్లా జాయింట్ కలెక్టర్ బి లావణ్య వేణి చెప్పారు. శుక్రవారం సర్ సీఆర్ఆర్ పబ్లిక్ స్కూల్‌లో జాతీయ నులిపురుగుల నివారణా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అల్బెండా జోల్ మాత్రలను పంపిణీ చేశారు. జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి,డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ శర్మిష్టలు విద్యార్థులతో మాట్లాడారు. నులి పురుగుల నివారణకు ఆల్బెండ జోల్ మాత్రలు వేసుకొనే విధానాన్ని విద్యార్థులకు వివరించడంతో పాటూ జేసీ, డీఎంహెచ్‌వోలు స్వయంగా మాత్రలను వేసుకున్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి మాట్లాడుతూ వ్యక్తిగత శుభ్రత పాటిండచం ద్వారానే అనేక రోగాలబారిన పడకుండా ఉంటామన్నారు. ఇందుకు క్రమశిక్షణతో కూడిన వ్యక్తగత శ్రద్ధ చాలా అవసరమన్నారు. డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ శర్మిష్ట మాట్లాడుతూ భోజనం చేసే ముందు ఖచ్చితంగా చేతులను శుభ్రం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో జిల్లా



ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ నాగేశ్వరరావు,ఆర్బీఎస్‌కే జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ నరేంద్ర కృష్ణ, జిల్లా మేనేజర్ నరేష్ బొప్పన, సీఆర్ఆర్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ వంకినేని రఘుకుమార్, ప్రిన్సిపల్ రాజ కళా శ్రీధరి తదితరులు పాల్గొన్నారు.

## ఆక్వా రంగం అభివృద్ధికి సిఎం జగన్ అవిరళ కృషి





### – రాష్ట్ర మంత్రి సిదిరి అప్పలరాజు

**నర్సాపురం,మేజర్‌న్యూస్:**ఆక్వారంగానికిరాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర పశుసంవర్ధక పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య శాఖమంత్రి సిదిరి అప్పలరాజు పేర్కొన్నారు.కాలేజీ ఆఫ్ ఫిషరీస్ సైన్స్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఫిషరీస్ యూనివర్సిటీ నేషనల్ డెవలప్మెంట్‌సౌజన్యంతోస్థానిక అల్లూరి సత్య నారాయణ రాజుసాంస్కృతిక కేంద్రంలో నిర్వహించిన మత్స్య సంపద జాగృతి అబియన్ ఒక్కరోజు వర్క్‌షాప్‌కి సిదిరి అప్పలరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆక్వా సాగుకు రైతులు అవగాహన కొరకు ఏర్పాటు చేసిన వివిధ రకముల స్టాల్స్ ను రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు తో కలిసి మంత్రి సిదిరిఅప్పలరాజు ప్రారంభించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసినసభలో ఆయన మాట్లాడుతూఆక్వా సాగుదారు లకు ఏడాదికి రూ:720 కోట్లు,270కోట్లు విద్యుత్ సబ్సిడీ కింద ప్రభుత్వం అందిస్తుందని ఆయన అన్నారు. కరోనా కష్టకాలంలో ఆక్వా రంగం నష్టపోకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకున్నదని ఆయనఅన్నారు.కోవిడ్ సంక్షోభం లో ప్రపంచమంతా మార్కెటు నష్టాల్లో ఉన్న సమయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రైతులు పక్షాన నిలబడి ఆదుకోవడం జరిగిందని ఆయన అన్నారు. దాదాపు 5సంవత్సరాలలో 33కోట్ల రూపాయలు ఎలక్ట్రికల్ సబ్సిడీలకు కేటాయింపు చేయటం జరిగిందని ఆయన అన్నారు. 5 ఎకరల నుండి 10 ఎకరాల వరకు విద్యుత్ సబ్సిడీ పెంచడం జరిగిందని ఆయన అన్నారు.50 వేల6 వందల ఎకరాల వరకు ఆక్వా విద్యుత్ సబ్సిడీ ఇస్తున్నామని ఆయన అన్నారు. ఏడాదికి 720 కోట్లు రూపాయలు ప్రభుత్వంపైభారం పడుతుందని ఆయనచెప్పారు. ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వడం వలన ఆక్వా రంగం ఇబ్బడి ముబ్బడిగా పెరుగుతున్నాయని ఆయన అన్నారు. రాయలసీమ వంటిప్రాంతాల్లోకూడ ఆక్వాసాలు చేస్తున్నారని ఆయన చెప్పారు.

ఆక్వా జోను నాన్ ఆక్వా జోన్ 4లక్షల65వేలఎకరాల్లో ఆక్వా సాగు జరుగుతుంద న్నారు. సుమారుగా మూడున్నర లక్షల ఎకరాలకు ఆక్వా జోన్ తేవడం జరిగిందని ఆయన అన్నారు. నాలుగున్నర సంవత్సరాల కాలంలో 577 కోట్లు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆక్వా రంగానికి వెచ్చించడం జరిగిందని ఆయన అన్నారు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ఒక్క రూపాయి కూడా ఆక్వారంగానికి ఖర్చు చేయలేదని ఆయన అన్నారు. సబ్సిడీ ప్రకటించిన తర్వాత 2019–20 సంవత్సరానికి 50 వేలు 20–21 సంవత్సరానికి 58 వేలు విద్యుత్ కనెక్షన్లు పెరిగా యని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు,మరో ముఖ్య అతిధి రాష్ట్ర ఆక్వా ఫిష్‌అసోసియేషన్ వైస్ చైర్మన్ వడ్డీ రఘురాం మాట్లాడారు.అనంతరం రూ:4లక్షల 80వేలు విలువ గల 6,టీవీఎస్ మోపెడ్లను60% సబ్సిడీతో రైతులకు అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ తిరుమని నాగరాజు ఆర్డీఓ అచ్యుత అంబరిష్, మత్స్యశాఖ ఓ ఎస్‌డి డా: సుధాకర్ ,డా: డీన్ రవీంద్ర కుమార్ రెడ్డి,డా:ఎంమాధవన్,ఫిష్ యూనివర్సిటీ ప్రిన్సిపాల్ డా: నీరజ,మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీ వెంకటరమణ, ఆక్వా చేపల రైతుల సంఘాల అధ్యక్షులు గాదిరాజు సుబ్బరాజు, ఐపిఆర్ మోహన్ రాజు, ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ ,జెడ్పిటిసిలు తిరుమని బాపూజీ, బొక్క రాధాకృష్ణ ,రాష్ట్ర ఫిషరీస్ బోర్డు డైరెక్టర్ పూర్ణచంద్రరావు, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు అంద్రాజు చల్లారావు జిల్లా మత్స్యశాఖ అధికారి ఆర్‌విఎస్‌వి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 'విర్డ్' ఆసుపత్రి సేవలు అభినందనీయం

### – జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్



**ద్వారకా తిరుమల,మేజర్‌న్యూస్ :** దివ్యాంగులలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు "విర్డ్" ఆసుపత్రి చేస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ కొనియాడారు. స్థానిక విర్డ్ ఆసుపత్రిలో దివ్యాంగులకు అందిస్తున్న కాలిపర్స్,కృత్రిమ అవయవాలు, వైద్య సేవలును శుక్రవారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అత్యాధునిక కృత్రిమ అవయవాల విభాగంలో ప్రోస్టాసిస్ 3డి ప్రింట్ తో తయారైన కృత్రిమ అవయవాలను దివ్యాంగులకు కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ కృత్రిమ అవయవాలు అందించడం ద్వారా నూతన జీవితం అందించడమేనని, ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న స్వచ్ఛంద సంస్థలు అభినందనీయులన్నారు. ప్రతీ ఒక్కరి దగ్గరకు వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వీరిలో ఏలూరు జిల్లాకు చెంది అర్హత ఉండి దివ్యాంగుల పెన్షన్ ఇంకా పొందని వారు ఎవరైనా ఉంటె తనకు తెలిపినట్లైతే వారికి దివ్యాంగుల పెన్షన్ మంజూరుకు చర్యలు తీసుకుంటానని కలెక్టర్ చెప్పారు. విర్డ్ ఆసుపత్రి చైర్మన్ ఎస్.వి.సుధాకరరావు మాట్లాడుతూ "విర్డ్" ఆసుపత్రిని 2008వ సంవత్సరంలో నెలకొల్పడం జరిగిందన్నారు. పుట్టుకతో వచ్చిన అంగవైకల్యంతో బాధపడే వారికి కాలిపర్స్, ప్రమాదంలో గాయపడి అవయవాలు కోల్పోయిన వారికి ఆసుపత్రిలో అత్యాధునిక కృత్రిమ అవయవాల విభాగంలో ప్రోస్టాసిస్ 3డి ప్రింట్ తో తయారైన కృత్రిమ అవయవాలు ఉచితంగా అందిస్తున్నామన్నారు. గుప్తా ఫౌండేషన్ చైర్మన్ మడుపల్లి మోహన్ గుప్తా కాలిపర్స్ అందించేందుకు సహకారం అందిస్తున్నారని తెలిపారు.విర్డ్ ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు,కృత్రిమ అవయవాల పంపిణీ గురించి ట్రస్టీ సభ్యులు, ఆసుపత్రి డాక్టర్ డా.భవ్యచంద్ కలెక్టర్ కు వివరించారు. కార్యక్రమంలో ట్రస్టీస్ ఐవీఆర్ సుధాకరరావు,వి. నారాయణ మూర్తి, ట్రస్ట్ సభ్యులు డా.హమీద్, డా.బాలాజీ, డా.విహారి, డా.ఫై.వి.నాగేంద్రబాబు, డా. సింధు,డా.గాయత్రి పాల్గొన్నారు.

## కుటుంబ సాధికార సారధుల ఎంపిక పూర్తి చేయాలి



**నర్సాపురం, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న సాధికార సారధులను వెంటనే పూర్తి చేయాలని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు, ఆ పార్టీ యువ నాయకుడు కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు అన్నారు. శుక్రవారంస్థానిక పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో ఎన్నికలు జరగనున్నాయని పార్టీ తరఫున పూర్తి ఏర్పాట్లు చేసుకుని సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి,యూనిట్ ఇంచార్జి,బూత్ కన్వీనర్లుతదితరులు పాల్గొన్నారు.

### నేడే కొవ్వలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా



**నరసాపురం,మేజర్ న్యూస్:** కొవ్వలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక తెలగా కళ్యాణ మండపంలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు. దేశ విదేశాల్లో ప్రసిద్ధి చెందిన 50 కంపెనీలకు చెందిన ఈ జాబ్ మేళాలో ఎంపికకు హాజరుకాను న్నారు. పదవ తరగతి నుండి బీటెక్ చదివిన విద్యాంస్థుల వరకు ఉద్యోగాలు పొందేందుకు అర్హులు. శుక్రవారం సాయంత్రం వరకు 5,000 మంది రిజిస్టర్ చేసుకున్నట్లు కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు తెలిపారు. హాజరయ్యే వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.

### నులి పురుగుల టాబ్లెట్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే డిఎన్ఆర్





**కైకలూరు,మేజర్‌న్యూస్ :** విద్యార్థుల బంగారు భవిష్యత్ కోసం వారి చదువుకు ఎటువంటి ఆటంకం కలగకుండా వారికి ఎటువంటి అనారోగ్యకరమైన లోపాలు లేకుండా ఆరోగ్యవంతంగా ఉంచడం కోసం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నులిపురుగుల నివారణ టాబ్లెట్స్ అందించటం. ప్రభుత్వం పిల్లల పై తీసుకున్న ప్రత్యేక శ్రద్ధ అని శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు పేర్కొన్నారు. కైకలూరు మండలం ఆటపాక గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నులిపురుగుల నివారణ టాబ్లెట్స్‌ను పంపిణీ కార్యక్రమంలో పాల్గొని టాబ్లెట్స్ ను విద్యార్థులకు అందించి జాతీయ నులిపురుగుల నిర్మూలన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అడవి వెంకట కృష్ణ మోహన్, మండల పార్టీ అధ్యక్షులు భట్రాజు శివాజీ, సర్పంచ్ తలారి మణిమ్మ , ఉప సర్పంచ్ బావిశెట్టి నాగేశ్వరరావు, మండల కో ఆప్షన్ సభ్యులు సోమల శ్యామ్ సుందర్, ఉప్పలపాటి జయ్‌దేవ్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, డాక్టర్స్ శంకర్, అన్నపూర్ణ, ఏంఎల్హెచ్పిలు, ఏఎన్‌ఏమ్స్, ఆశా వర్కర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నులి పురుగుల నిర్మూలనకు ఆల్బెండజోల్ మాత్రలు

### – చిన్నారులకు వేయాలి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి



**భీమవరం,మేజర్‌న్యూస్ :** జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం సందర్భంగా స్థానిక పురపాలక సంఘం శ్రీ పొట్టి శ్రీరాములు బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థినులకు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి స్వయంగా ఆల్బెండజోల్ మాత్రలను వేశారు. అనంతరం బాలికలతో జిల్లా కలెక్టరు కొద్దిసేపు ముచ్చటించారు. ఆల్బెండజోల్ మాత్రలు వలన మనకు కలిగే ప్రయోజనాలు ఏమిటి, గతంలో మీరంతా వేసుకున్నారా, మీతో పాటు మీ కుటుంబలో ఉన్న సోదర, సోదరీమణులకు, ఇంటి పక్కన ఉన్న పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయించే భాధ్యత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాలో అంగన్వాడి పిల్లలు 51,649 మంది, 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు 2లక్షల 35వేల 711 మంది, ఇంటర్మీడియట్ నుండి డిగ్రీ మొదటి సంవత్సరం వరకు 38వేల 025 మంది మొత్తం 3లక్షల 25వేల 385 మందికి ఉన్నారని, ఏ కారణం చేతనైనా దూర ప్రాంతాలకు వెళ్ళిన వారు ఎవరైనా ఉన్నట్టయితే అటువంటి వారిని గుర్తించి ఈ నెల 16వ తేదీ శుక్రవారం మాత్రలను అందించుటకు అన్ని చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్‌కు,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లల్లో అనారోగ్యానికి కారణమయ్యే నులి పురుగుల నివారణలో భాగంగా 1 నుండి 19 ఏళ్ల లోపు వయస్సు ఉన్న పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయడం జరిగిందని, ప్రతి ఒక్కరు తప్పక వేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె.శ్రీనివాసులు రాజు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.డి మహేశ్వర రావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్.వెంకట రమణ, పురపాలక సంఘం కమీషనరు యం.శ్యామల, తహాశీల్దారు యల్.శివ కుమార్,మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానో పాధ్యాయులు జె.సుధారాణి, వైద్యాధికారులు, ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు, వార్డు సచివాలయ సిబ్బంది, ఆశావర్కర్లు, వార్డు వాలంటీర్లు, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు

### పవన్ కళ్యాణ్ మాట విని టిడిపికి ఓటు వేస్తే నష్టపోతారు

### సకల జన సమ్మేళన యాత్రలో డిప్యూటీ సీఎం 'కొట్టు'



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:**రాష్ట్రఉప ముఖ్యమంత్రి, దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ చేపట్టిన సకల జన సమ్మేళన యాత్ర తాడేపల్లిగూడెం మండలం మాధవరం గ్రామంలో శుక్రవారం వీధి వీధినా కొనసాగింది. వైసి పి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్న తీరును గురించి అడిగి తెలుసుకున్నారు. పార్టీలకతీతంగా తమ ప్రభుత్వం అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తుందని ఈ సందర్భంగా ఆయన వివరించారు. కాపు ప్రాభల్యం అధికంగా ఉండే మాధవరం గ్రామంలో పవన్ కళ్యాణ్ మాట విని తెలుగుదేశానికి ఓటు వేస్తే నష్టపోతామంటూ ప్రజలకు అవగాహన కలిగించారు. సినీ వ్యామోహంలో పవన్ కళ్యాణ్ మాట విని జనసేనలో తిరిగే కాపు యువతకు తల్లిదండ్రులు సరైన మార్గం చూపించాలని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరు జరగబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ పిలుపునిచ్చారు. మండలంలో అతిపెద్ద గ్రామమైన మాధవరం లో మంత్రి కొట్టు శుక్రవారం సాయంత్రం నుంచి రాత్రి బాగా పొద్దుపోయే వరకు వీధి వీధి సందు సందు తిరుగుతూ ప్రతి ఇంటి ముందు ఆగి ప్రజలతో మాట్లాడుతూ తిరిగి వారితో మాట్లాడిస్తూ సకలజన సమ్మేళన యాత్ర సాగింది. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు స్వచ్ఛందంగా మంత్రి కొట్టు వెంట యాత్రలో పాల్గొన్నారు. మహిళలు హారతులు ఇచ్చి పూలు జల్లుతూ స్వాగతం పలికారు.

## బిజెపి తరఫున గారపాటిని గెలిపిస్తే డబుల్ ఇంజన్ అభివృద్ధి





**కామవరపుకోట,మేజర్ న్యూస్:** పదహారేళ్లగా ప్రజా సేవకుడిగా ఉన్న గారపాటి చౌదరిని బిజెపి తరుపున ఏలూరు ఎంపీగా ఎన్నుకుంటే మన ప్రాంతంలో డబుల్ ఇంజన్ అభివృద్ధి ఖాయమని ప్రముఖ సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ అన్నారు. శుక్రవారం జబర్దస్త్ కళాకారులు, సినీ గాయకులతో కూడిన బృందం కామవరపుకోట మండలం జీలకర్రగూడెం గ్రామంలో బిజెపి తరుపున ప్రచారం నిర్వహించి సందడి చేసింది. ప్రధాని మోడీ నేతృత్వంలోని కేంద్ర బీజేపీ ప్రభుత్వం చేస్తున్న అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి, గత 16 సంవత్సరాలుగా తపన ఫౌండేషన్ ద్వారా గారపాటి సీతారామాంజనేయ చౌదరి చేస్తున్న సేవలను వివరిస్తూ జబర్దస్త్ టీమ్, సినీ గాయకులతో కూడిన బృందం జీలకర్రగూడెం గ్రామంలో ప్రచారాన్ని నిర్వహించింది. వెటర్నరీ హాస్పిటల్ సెంటర్లో జబర్దస్త్ కళాకారులు అదిరే అభి, అప్పారావు, బాబీ, వినోద్ (వినోదిని), ఇమ్మాన్యుయేల్ హాస్య భరిత ప్రదర్శనలు చేయగా సినీ గాయకులు లాస్య ప్రియ, అరుణ్ కౌండిన్య లు సినీ పాటలు పడి స్థానిక ప్రజలను అలరించారు. జిల్లా వ్యాప్తంగా తపన ఫౌండేషన్ ద్వారా సొంత నిధులతో నిస్వార్థంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న గారపాటి చౌదరినీ ఏలూరు పార్లమెంటు సభ్యునిగా ఎన్నుకున్నట్లయితే అవినీతికి పాల్పడకుండా అభివృద్ధి చేసి చూపెడతారని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మరోసారి రావడం ఖాయమని మన ప్రాంతం నుంచి బిజెపి నేత గారపాటి చౌదరి ఎంపిగా ఉంటే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ అన్నారు. పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు చౌటపల్లి విక్రమ్ కిషోర్, నియోజవర్గ కన్వీనర్ ఏసుబాబు, మండల అధ్యక్షులు బి. మహేంద్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

## కామినేనికే కైకలూరు?

### బిజెపి - టిడిపి - జనసేన

### ఉమ్మడి అభ్యర్థిగా రంగంలోకి!



**ఏలూరు,సూర్యబ్యూరో:** పూర్వపు కృష్ణాజిల్లా, ప్రస్తుతం ఏలూరు జిల్లాలో ఉన్న కైకలూరు అసెంబ్లీ నియోజకవర్గం రాజకీయం ఆసక్తిగా మారింది. మాజీ మంత్రి, బిజెపి రాష్ట్ర నేత కామినేని శ్రీనివాస్ రాజకీయం ఏమిటి? అనే అంశం చర్చనీయాంశంగా మారింది. ఆయన ఈసారి మళ్లీ కైకలూరు నుండి పోటీ చేయడం అనివార్యంగా కనిపిస్తోంది.2009లో అప్పటి టిడిపి అభ్యర్థి జయమంగళ వెంకటరమణ పై ప్రజారాజ్యం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి కేవలం 974 ఓట్ల తేడాతో కామినేని ఓటమి పాలయ్యారు.2014 లో టిడిపి జనసేన మద్దతుతో బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి వైసీపీ అభ్యర్థి ఉప్పల రాంప్రసాద్ పై 21,571 ఓట్ల భారీ ఆధిక్యం తో విజయం సాధించారు. అప్పుడు చంద్రబాబు నాయుడు మంత్రి వర్గంలో కామినేని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. అనంతరం జరిగిన 2014 ఎన్నికలలో ఆయన పోటీ చేయలేదు. కానీ ఇటీవల కాలంలో తరచూ ఆయన నియోజకవర్గ పరిధిలోని స్వగ్రా నికి వస్తూ, ముఖ్య నాయకులను కలుస్తూ, అనేక కార్యక్రమాల్లో పాల్గొంటున్నా రు. ఇప్పుడు మళ్లీ జరగనున్న ఎన్నికల్లో కైకలూరు నుండి పోటీకి సిద్ధం అవుతున్నారు. టిడిపి ౦ జనసేన పొత్తు కుదిరిన నేపథ్యంలో ఆయన జనసేన అభ్యర్థిగా రంగంలోకి దిగుతారా? అనే అంశంపై చర్చలు జరుగుతున్న నేపథ్యంలో తాజాగా టిడిపి జనసేను బిజెపి మధ్య మళ్లీ ఎన్నికల పొత్తు దాదాపుగా ఖాయం అనే పరిస్థితులు ఏర్పడ్డాయి. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ఢిల్లీ వెళ్లి బిజెపి అగ్ర నేతలు అమిత్ షా, నడ్డాతో ప్రాథమికంగా చర్చలు జరిపిన విషయం విధితమే. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వైసీపీని మళ్లీ రాకుండా చేయాలంటే బిజెపితో కూడా పొత్తు ఉండాలని చేసిన కృషి ఫలించినట్లు అయింది. ఈ నేపథ్యంలో బిజెపికి కైకలూరు అసెంబ్లీ స్థానం కేటాయించడం దాదాపుగా ఖాయంగా కనిపిస్తోంది. అక్కడ నుండి మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ కే మళ్లీ ఛాన్స్ దొరికే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. మూడు పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా ఆయన మళ్లీ పోటీ చేసే అవకాశాలు హెచ్చుగా ఉన్నాయి

## హామీలను నెరవేర్చండి



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** ఆశ వర్కర్లకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట తప్పి అక్రమ అరెస్టులకు పూను కోవటం సిగ్గుచేటని సిఐటియు మండల కార్యదర్శి చిట్టి బొమ్మ కొండల రావు విమర్శించారు. శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొంటూ అక్రమ అరెస్టులకు నిరసనగా జీలుగుమిల్లి మండలంలోనిజీలుగుమిల్లి,కామయ్యపాలెం రాచన్న గూడెం పీహెచ్‌సీ లోని ఆశ వర్కర్లుతో కలిసి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. పీహెచ్ సీ ముందు ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశ వర్కర్లు చేపట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని అక్రమ అరెస్టులతో ఆపాలని ప్రయత్నం చేశారని ఎక్కడకక్కడే పోలీస్ స్టేషన్ లు అన్ని ఆశ వర్కర్ లతో నింపేశారని మండిపడ్డారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని ముఖ్యమంత్రి అక్రమ అరెస్టులు చేసే హక్కు ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. ఆశ వర్కర్లపై ధమనకాండ సృష్టించిన ప్రభుత్వం వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్తశుద్ధి ఉంటే ఆశా వర్కర్ లకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని కోరారు. జగన్మోహన్ రెడ్డి దగ్గర చిత్తశుద్ధి లేదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ యూనియన్ నాయకులు బొంతు శోభారాణి, పాలకొల్లు రమణ మూడు పి ఎస్ సి ల ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

సూర్య
పశ్చిమ గోదావరి
శనివారం
10 ఫిబ్రవరి 2024


# వెట్టి చాకిరి నిర్మూలన పై న్యాయ విజ్ఞాన సదస్సు



నరసాపురం,మేజర్న్యూస్ :"వెట్టి చాకిరీ చేయించుకోవడం చట్టరీత్యా నేరమనీ, దానిని నిర్మూలించాల్సిన అవసరముందని, వ్యాపారస్తులు ఈ విషయం పై అవగాహన కలిగి ఉండాలని, బాల కార్మికులను పనిలో పెట్టుకోవద్దని" నరసాపురం అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కె శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం "వెట్టి చాకిరీ నిర్మూలన దినోత్సవం" దినోత్సవం సందర్భంగా నరసాపురం క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ హాలులో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. సదస్సుకు న్యాయమూర్తితో పాటు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ ఆకన లక్ష్మి వెట్టి చాకిరీ చేయిస్తే చట్టపరంగా తీసుకునే చర్యల గురించి అవగాహన కల్పించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు, సంస్థ సభ్యులు చల్లా దానయ్య నాయుడు, సీనియర్ న్యాయవాది నారిన శ్రీనివాసరావు, ఉచిత న్యాయవాది నక్కా ఆనందబాబు, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కె బి ఆర్ శర్మ, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# ప్రమాదానికి గురైన కార్యకర్తలకు పరామర్శ



**టిడిపి నాయకులు ముప్పిడి సురేష్ రెడ్డి**

**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** మండలంలోని దర్భ గూడెం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్తలు ఇటీవల ప్రమాదానికి గురైన మోయ్యటి జాను, జాల వెంకటేష్, జాల సత్తియా లకు గ్రామ టిడిపి నాయకులు ముప్పిడి సురేష్ రెడ్డి బాధితుల ఇంటికి వెళ్లి బాధితులను కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ అవసరాలు నిమిత్తం ఒక్కొక్కరికి రూ. 2 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భాన్ని ఉద్దేశించి ముప్పిడి సురేష్ రెడ్డి మాట్లాడుతూ టిడిపి కార్యకర్తలకు అన్నివేళలా తోడుగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాయల ఏసు, బచ్చు వీరస్వామి, కలపాల శ్రీను, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఏటి గట్టు అవినీతి పనులపై సీబీఐ ఎంక్వైరీ చెయ్యాలి

**మాజీ ఎమ్మెల్యే బండారు డిమాండ్**



**నర్సాపురం, మేజర్ న్యూస్ :** పట్టణంలోని పొన్నపల్లి వద్ద గోదావరి గట్టు పనుల్లో నాణ్యత లోపం కారణంతో మూడో సారి జారిన ఏటిగట్టు ను శుక్రవారం మాజీ ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు పరిశీలించారు.

ఈ సందర్భంగా మాధవ నాయుడు మాట్లాడుతూ ఏటి గట్టు పనులకు వినియోగించే రాయి నాణ్యత పైన గవర్నర్ నుండి సబ్ కలెక్టర్ వరకు అనుమానాలు వ్యక్తం చేస్తూ పలుమార్లు పిర్యాదు చేసిన ప్రభుత్వ ఉన్నత అధికారులు పట్టించుకోలేదని అన్నారు. ఎమ్మెల్యే ప్రసాదరాజు బినామీ కాంట్రాక్టర్ కావడంతోనే అధికారులు మూడు సార్లు ఏటీగట్టు జారిన విచారణ చెయ్యటం లేదని అన్నారు. ఈ పనులపై సీబీఐ ఎంక్వైరీ చేసి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు డిమాండ్ చేశారు. ఏటి గట్టు పనుల్లో నాణ్యత లోపం వల్లే తరచూ గోదావరి ఏటిగట్టు జారి పడుతుందని అన్నారు. గట్టు ఫౌండేషన్ పటిష్ట పరచకుండా పనులు చేస్తున్నారని ఆయన అన్నారు. ఫౌండేషన్ లో గ్రావెల్ రాయి వాడారని, క్వాలిటీ రాయి వాడలేదని అన్నారు. ఫౌండేషన్ లో హై డెన్సిటీ రాళ్లు, 300 యమ్ యమ్ రాయి వాడాలని అన్నారు. మొదట వేసిన రాయి నాసిరకం రాళ్లు కావడంతో పనులు మొదలు పెట్టి ఆరు నెలలు కూడా గడవక ముందే మూడు సార్లు ఏటిగట్టు జరిగిపోయిందని అన్నారు. వర్షాలు, వరదలు లేని ఇప్పుడే ఈ పరిస్థితి వుంటే భవిష్యత్తు లో వరదలు, తుఫాన్లు వస్తే గోదావరి గట్టు రక్షణ మాటేమిటని అధికారులను ప్రశ్నించారు. దీనితో నరసాపురం ప్రజలు భయాందోళన చెందుతున్నారని అన్నారు. ఏటి గట్టు ప్రాంతంలో ప్రజల ప్రాణాలకు రక్షణ ఎటువంటి చర్యలు లేవని అన్నారు. ప్రజలను కాపాడవలసిన ప్రజాస్వామ్య వ్యవస్థ లోని ప్రభుత్వ అధికారులు అవినీతి ఎమ్మెల్యే ప్రసాద్ రాజు కు లొంగిపోతే ప్రజాస్వామ్యం తో పాటు, ప్రజల ప్రాణాలు కూడా పణంగా పెట్టవలసి వస్తుందని అన్నారు. నాణ్యత లోపంతో పనులు చేసిన ఏటిగట్టు పనులకు బిల్లులు మంజూరు కు ఎలా అధికారులు ప్రతిపాదనలు పెడతారని అన్నారు. ఏటి గట్టు పనుల పై సీబీఐ విచారణ చేపట్టి, నాణ్యత లేని పనులు చేయిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి చిటికెల రామ్మోహనరావు, పొనమండ నాగేశ్వరరావు, మాజీ వైస్ ఎంపిపి అంద్రాజు రామన్న, చెంపాటి సత్యనారాయణ రాజు, రేవు ప్రభుదాస్, కొండేటి శ్రీను, వాతాడి కృష్ణ, మాంద్రు హేమలత, నడిపుడి కృష్ణ, నిప్పులేటి బోసు, రెడ్డిం శ్రీను, పులపర్తి శ్రీధర్, యర్రమిల్లి యోగి, కొల్లటి హరి, కవురు రంగ, గన్నవరపు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# శిరస్త్రాణం ప్రాణాధారం

## : డిటిఓ టి.ఉమామహేశ్వరరావు



భీమవరం,మేజర్ న్యూస్ :4జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం రవాణా శాఖ అద్వర్యంలో విస్సాకోడేరు రిలయన్స్ బంక్ వద్ద నుండి ఎస్.ఆర్.కే.ఆర్ శిరస్త్రాణం (హెల్మెట్) ర్యాలి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా రవాణా అధికారి టి.ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి మోహన నడపాలన్నారు. హెల్మెట్ ర్యాలీని జిల్లా రవాణా అధికారి టి.ఉమామహేశ్వర రావు ప్రారంభించారు. హెల్మెట్ ర్యాలిలో సుమారు 125 మంది వాహన చోదకులు పాల్గొన్నారు. ర్యాలీలో భీమవరం ట్రాఫిక్ సిఐ దాసు, మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్స్ సి హెచ్ వెంకట రమణ, కె.ఎస్.ఏన్ ప్రసాద్,అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ ఏం.రవి కుమార్,ఏన్.ఎల్.ఎస్ లక్ష్మి, సిబ్బంది, భీమవరంలో ఉన్న వివిధ బైక్ షో రూమ్ల సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో ఆధునీకరించిన క్యాంటీన్ ప్రారంభం



భీమవరం,మేజర్న్యూస్ :జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో అన్ని హంగులతో రీ మోడల్ చేసిన విజయ దుర్గ క్యాంటిన్‌ను శుక్రవారం ఇన్చార్జి జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నారాయణ రెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కానాల సంగీత్ మాధుర్ కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ జిల్లా కలెక్టరేట్ అధికారులకు,సిబ్బందికి,కలెక్టరేట్‌కు వచ్చే ప్రజలకు మంచి నాణ్యమైన,రుచికరమైన పదార్థాలను పరిశుభ్రమైన వాతావరణంలో అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టరు కానాల సంగీత్ మాధుర్,వివిధ శాఖల సిబ్బంది,క్యాంటీన్ నిర్వాహకురాలు నెల్లి నిర్మల కుమారి, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ నిత్య జపంతో మానసిక వికాసం



**శ్రీశ్రీశ్రీ వాసుదేవ గురుస్వామి**

**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** లోక కళ్యాణార్థం పుణ్యక్షేత్రానికి పాదయాత్రలు చేయడం ప్రజల్లో ధార్మిక చైతన్యం కోసం శ్రీరామ్ అనే శబ్ద వాచకం నిత్యం జపం చేయడం వలన మానసిక వికాసం శ్రీరాముని యొక్క దివ్య ఆశీస్సులు లభిస్తాయి అని శ్రీశ్రీశ్రీ వాసుదేవ గురుస్వామి పేర్కొన్నారు. కాకినాడ అచ్చంపేట నుంచి నాలుగో తేదీన శ్రీ వాసుదేవ గురుస్వామి యొక్క ఆధ్వర్యంలో 350 మంది మహిళలు యువకులు వృద్ధులు శ్రీ సీతారామచంద్రస్వామి దివ్య రథోత్సవ పాదయాత్రగా భద్రాచలం కు బయలుదేరగా ఆరవ రోజున జీలుగుమిల్లి మండలం లక్ష్మీపురం ఆంజనేయ స్వామి విగ్రహం వెనుక శివాలయం వద్ద దర్భ గూడెం సొసైటీ అధ్యక్షులు కొల్లూరి రాంబాబు ఆధ్వర్యంలో 350 మంది రామభక్తుల పాదయాత్రికులకు భోజన ప్రసాదములు వసతిని ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమంలో అన్న ప్రసాదము దాత కొల్లూరి రాంబాబు, చౌదరి రెడ్డి,అక్కిరెడ్డి ప్రసాదు, అంబటి పుల్లారెడ్డి, సింగులూరి పార్థసారథి,ఎర్రమల్ల సత్యనారాయణ, చంటయ్య,గుర్రాల సురేష్ లు పాల్గొన్నారు. భద్రాచలం పాదయాత్రికులకు జీలుగుమిల్లి సెంటర్లో బిజెపి నాయకులు కక్కిరాల అప్పారావు తేనీరు అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేదుల జనార్దన్ రావు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేసిన ఎంహెచ్‌ఓ డాక్టర్ మాలతి





**ఏలూరు కార్పొరేషన్, మేజర్న్యూస్:** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఏలూరులో స్థానిక కస్తూరిబా బాలికోన్నత పాఠశాల ప్రాంగణం నందు శుక్రవారం ఏలూరు నగర పాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ డా. మాలతి విద్యార్థిని లకు నులిపురుగుల నివారణ మందులు అల్బెన్డజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా. మాలతి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యతిగత పరుశుభ్రతపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. భోజనానికి ముందు , మల విసర్జన అనంతరం చేతులను శుభ్రం చేసుకోవాలని, ప్రతీ పాఠశాలలోని ఇందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. శరీరంలో నులిపురుగులు కారణంగా ఎన్నో అనారోగ్యాలు వస్తాయని, వాటిని నివారణకు అల్బెన్డజోల్ టాబ్లెట్స్ ను వేసుకోవాల న్నారు. ఈ కార్యక్రమముల ఆర్ బి ఎస్ కె టీమ్, యూ పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ వారు, నగరపాలక సంస్థ హెల్త్ అసిస్టెంట్, సంబంధిత సచివాలయ హెల్త్ సెంటరీ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# రహదారుల భద్రతకు యువత తోడ్పడాలి

**– డిటిఓ టి.మహేశ్వర రావు**



**భీమవరం,మేజర్న్యూస్ :**35వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా భీమవరం ఆదిత్య డిగ్రీ కాలేజీ నందు విద్యార్థులకు, కళాశాల బస్సు చోదకులకు అవగాహనా సదస్సు కార్యక్రమం జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ అవగాహనా సదస్సులో జిల్లా రవాణా అధికారి టి.ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ విద్యార్థుల వాహనము నడుపునపుడు విధిగా శిరస్త్రాణం ధరించవలయునని,ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, ఓవర్ స్పీడింగ్ చేయద్దు అని విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. ఆదిత్య డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ ఏ.అనురాధ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి డ్రైవింగ్ లైసెన్స్‌లు పొందవలయునని,డ్రైవింగ్ చేయునప్పుడు జాగ్రత్తగా వేళ్ళవలయునని సూచించారు. ఈ కార్యక్రమంలో వాహన తనిఖీ అధికారి కె.ఎస్.ఏన్ ప్రసాద్ మాట్లాడుతూ కాలేజీ బస్సు చోదకులు బస్సు నడుపు సమయంలో మొబైల్ వాడరాదు అని, ట్రాఫిక్ రూల్స్ తప్పని సరిగా పాటించాలని, మద్యం సేవించి బస్సు నడపరాదు అని సూచించారు, డాక్టర్ హనుమ లక్ష్మి గుడ్ సమారిటన్ గురించి విద్యార్థులు, కాలేజీ బస్సు చోదకులకు వివరించారు. ఫస్ట్ ఎయిడ్ గురించి పలు సూచనలు చేశారు. ఈ అవగాహనా సదస్సు లో 150 విద్యార్థులు, కాలేజీ బస్సు చోదకులు పాల్గొన్నారో. ఈ కార్యక్రమంలో భీమవరం వాహన తనిఖీ అధికారి కె.ఎస్.ఎన్ ప్రసాద్, డాక్టర్ హనుమ లక్ష్మి, ఆదిత్య డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ ఏ.అనురాధ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సురేష్ కుమార్, కళాశాల విద్యార్థులు, డ్రైవర్లు, పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో మానవతచే పురస్కారాలు



**భీమడోలు, మేజర్ న్యూస్:** విద్యార్థులు కష్టపడి కాక ఇష్టపడి చదవడం ద్వారా లక్ష్యాన్ని చేరుకోవచ్చునని పొలసానిపల్లి బాలయోగి గురుకులం బాలికల పాఠశాల, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వెంకటరమణ తెలిపారు. పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థులకు స్వచ్ఛంద సంస్థ మానవత ద్వారా కెరియర్ గైడెన్స్,

సెల్ఫ్ డిఫెన్స్ ,నైతిక విలువలు కాపాడుకోవడం అనే అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ అధ్యక్షత వహించారు ముఖ్యఅతిథిగా పాల్గొన్న మానవత కెరియర్ గైడెన్స్ జిల్లా డైరెక్టర్ తుమ్మల వెంకట ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ, విద్యార్థులు ఉన్నత విలువలతో కూడిన ఆలోచనలతో చేరవలసిన లక్ష్యాలను నిర్ణయించుకోవాలని కోరారు. మానవత సంస్థ కెరియర్ గైడెన్స్ కమిటీ కన్వీనర్ ,మరియు మానసిక విశ్లేషకులు అంబటి జయలక్ష్మి మాట్లాడుతూ, విద్యార్థినిలు ఆత్మరక్షణ చేసుకునే విధానం పట్ల అవగాహన కలిగి ఉండాలని ,అవసరం మేరకు పోలీసులు ప్రత్యేకించిన యాప్ సేవలను వినియోగించుకోవాలని కోరారు .ఇదే క్రమంలో నైతిక విలువలకు ప్రాధాన్యత ఇస్తూ తమ ముందు ఉన్న లక్ష్యాలను సాధించాలని కోరారు. అనంతరం పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థులు పి .తేజస్విని,డి.మమత లకు వారు సాధించిన విద్యా ప్రమాణాల ఆధారంగా నగదు పురస్కారం, పుస్తకాలు ,మెమెంటోలు, మెరిట్ సర్టిఫికెట్లు అందజేశారు ఇదేవిధంగా ఇంటర్ విద్యార్థులుఘ ఎన్ వేదిక, డి మమత ,హర్షిత , సౌజన్యలకు నగదు పురస్కారాలను అందజేశారు కార్యక్రమంలో మానవత సంస్థ జిల్లా కన్వీనర్ రామిశెట్టి గంగాధర రావు, భీమడోలు శాఖ చైర్పర్సన్ గుళ్ళ నూకరాజు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నిర్మల పాల్గొన్నారు.

# బీసీలకు అన్ని విధాల అండ

**జనసేన నియోజకవర్గ ఇన్చార్జి బొలిశెట్టి శ్రీనివాస్**



**తాడేపల్లిగూడెం, మేజర్న్యూస్:** తాడేపల్లిగూడెం నియోజకవర్గం లోని వివిధ గ్రామాలకు చెందిన గంగిరెడ్ల కులస్తులు రూరల్ మండల అధ్యక్షులు అడప ప్రసాద్ నియోజవర్గ అధికార ప్రతినిధి సజ్జ సుబ్బు ల ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం జనసేన పార్టీ ఇంచార్జ్ బొలిశెట్టి శ్రీనివాస్ సమక్షంలో జనసేన పార్టీ లో చేరారు. అనంతరం కుల నాయకులు సిహెచ్ కొండయ్య మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం బీసీలను అన్ని రకాలుగా మోసం చేసిందని రాబోయే జనసేన తెలుగుదేశం పార్టీ ఉమ్మడి ప్రభుత్వం బీసీల కష్టాల్ని తీర్చుతుందన్నారు. గంగిరెడ్ల ఉన్నతికి బొలిశెట్టి శ్రీనివాస్ హామీ ఇవ్వడం హర్షనీయమన్నారు. నియోజకవర్గం లోని 3000 మందికి పైగా గంగిరెడ్లు కులస్తులు ఉన్నారని వారిని జనసేన వైపు నడిపే బాధ్యత తీసుకుంటామని అన్నారు. అనంతరం బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీలకు అండగా అన్ని రకాలుగా వారి ఉన్నతికి కృషి చేస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వంలో మగ్గిపోతున్న పేద మధ్యతరగతి కుటుంబాల్లో వెలుగులు నిండాలం టే వైసీపీని ప్రజలు చిత్తుగా ఓడించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు వర్తనపల్లి కాశీ, నీలపాల దినేష్, మట్ట రామకృష్ణ, కేశవభట్ల విజయ్, బయనపాలేపు ముఖేష్, సండక రమణ తదితరులు పాల్గొన్నారు.

## వేసవికి ముందే గ్రామాల్లో త్రాగునీరు కొరతను తీర్చాలి

**జనసేన సమన్వయకర్త బివి రావు ప్రశ్నించారు**



**కలిదిండి, మేజర్ న్యూస్ :** కలిదిండి మండలం సానా రుద్రవరంలి గ్రామంలో జనసేనజనబేరి పాదయాత్రలో భాగంగా కైకలూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త సివిబీవీ రావులి పాద యాత్రను నిర్వహించారు. పవన్ కళ్యాణ్ ఆశయాలు పార్టీ సిద్ధాంతాలు నచ్చి గ్రామంలోని యువత బి వి రావు సమక్షంలో చేరారు. అనంతరం పాదయాత్ర భాగంగా బివి రావుకి గ్రామస్తులు పూల మాలతో, శాలువాతో సత్కరిస్తూ, పూల వర్షం కురిపించారు. ప్రధానంగా గ్రామాల్లో త్రాగు సాగు కుళాయిల పంపు కలెక్షన్ సరిగా లేవని నీటి కొరతను తీర్చాలంటూ ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల గ్రామస్తులు అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలియ జేశారు. ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో అధికారం లోకి వచ్చేది జనసేన – టిడిపి కూటమి అన్ని సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన ఎంపీటీసీ తమ నాలవాసు.పోకల దేవేంద్ర గోపాలకృష్ణ, కోట విప్లవవర ప్రసాద్, విజయ్ కుమార్,తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సార్వత్రిక ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

**– జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి**



**భీమవరం,మేజర్న్యూస్ :** రానున్న సార్వత్రిక ఎన్నికలను పూర్తి అవగాహనతో పగడ్బందీగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో రీసర్వే,సమిత్వ,గ్రహనిర్మాణాల రిజిస్ట్రేషన్, వైద్య ఆరోగ్యశాఖ, ఎలక్షన్స్ తదితర అంశాలపై డివిజన్,మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ రామ సుందర్ రెడ్డి సంయుక్తంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మండల తహసిల్దార్లు, ఎంపీడీవోలు అందరూ బదిలీలపై నూతనంగా విధులకు హాజరయ్యారని,మీరంతా బాధ్యతాయుతంగా వ్యవహరించి సమర్థవంతంగా పనులు నిర్వహించాలని ఆమె అన్నారు. తమ ముందు అధికారులు నిర్వహించిన పనులపై పూర్తి అవగాహన కలిగి ఉండి,తర్వాత చేయవలసిన విధివిధానాలపై పూర్తి అవగాహన పొందాలన్నారు. అప్పుడే సమర్థవంతంగా తమ విధులను నిర్వహిం చగలరనీ ఆమె అన్నారు. మండలాధికారులు కచ్చితంగా తమ హెడ్ క్వార్టర్‌లోనే ఉండాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి, ఆర్డీఓలు కె.శ్రీనివాసులు రాజు,యం.అచ్యుత అంబరీష్, కె.చెన్నయ్య, ట్రైనీ డిప్యూటీ కలెక్టరు, గృహ నిర్మాణ శాఖ పిడి కానాల సంగీత్ మాధుర్, జిల్లా వార్డు, గ్రామ సచివాలయాల అధికారి కెసిహెచ్ అప్పారావు,జిల్లా వివిధ శాఖల అధికారులు,డియల్డివో ఏవి అప్పారావు, తహశీల్దార్లు, యంపిడివోలు, ఈవోపీఆర్డీలు, డిప్యూటీ తహశీల్దార్లు, మండల సర్వేయర్లు, పాల్గొన్నారు.

# దివ్యాంగులకు రూ. 19 లక్షల రుణం చెక్కులు పంపిణీ

**– జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి**

**ఏలూరు,మేజర్న్యూస్ :** జిల్లాలో విభిన్న ప్రతిభావంతులైన దివ్యాంగులు కుటుంబపోషణకు ఆర్థిక వెసులుబాటు కల్పించడానికి దివ్యాంగులకు తక్కువ వడ్డీతో, ఈఎంఐ ద్వారా జాతీయ దివ్యాంగుల ఆర్థిక అభివృద్ధి సంస్థ(ఎన్ హెచ్ ఎఫ్ డి సి) జిల్లాలో 4గురికి రుణాలను మంజూరు చేసిందని జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి తెలిపారు. శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో ఎన్ హెచ్ ఎఫ్ డి సి జిల్లా మేనేజర్, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహాయసంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ రాకడ మణి ఆధ్వర్యంలో జాతీయ దివ్యాంగుల ఆర్థిక అభివృద్ధి సంస్థ ద్వారా మంజూరైన రూ. 19 లక్షల చెక్కులను నలుగురు దివ్యాంగులకు చెక్కును జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి చేతులమీదుగా చెక్కులను అందజేశారు. దివ్యాంగులు ఈరుణాలను సద్వినియోగం చేసుకొని వారు చేసే వ్యాపారాలు మెరుగుపరచుకొని ఆర్థికంగా ఎదగాలని ఆమె కోరారు. దివ్యాంగుల సంక్షేమ శాఖ ఎడి రాకడ మణి మాట్లాడుతూ



దివ్యాంగులైన బేతు విజయవాణి, జుజ్జువరపు వెంకటేష్వరరావు, కంకిపాటి బాబూరావు, కంకిపాటి చిరంజీవి వారలకు ఒకోక్కరికి రూ. 4.75 లక్షలు చొప్పున రూ. 19 లక్షల లక్షల చెక్కులను జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా అందించారని తెలిపారు.

## వేడంగి పాలెంలో అన్నసంతర్పణ



**పోడూరు, మేజర్న్యూస్:** మండలం వేడంగి పాలెం గ్రామంలో శుక్రవారం జరిగిన మావుళ్ళమ్మ, మహాలక్ష్మి అమ్మవార్ల జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవార్లను ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు దర్శించుకున్నారు. అన్నసం తర్పణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకువడ్డించారు. ఆయన మాట్లాడుతూ అమ్మవార్ల కటాక్షం దీవెనలు గ్రామస్తుల ందరికీ ఉండాలని అన్నారు. ఉత్సవాలు ఘనంగా నిర్వహించిన ఆలయ కమిటీ పెద్దలు, గ్రామస్తులు, యువతకుకృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండేటి సురేష్, మేడిశెట్టి బుజ్జి, గుడాల వెంకట సత్యనారాయణ, మీసాల సత్యనారాయణ, గుడాల శివ ప్రసాద్ తదితర ముఖ్య నాయకులూ పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

**– సిపిఐ పెంటపాడు మండల కార్యదర్శి కళింగ లక్ష్మణరావు**



**పెంటపాడు, మేజర్ న్యూస్ :** పెంటపాడు మండలం పెంటపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ముదునూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లకు చెందిన ఆశా వర్కర్లు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని,చలో విజయవాడ వెళ్తున్న తమ ఆశా కార్యకర్తలను అక్రమ అరెస్టులు, గృహనిర్బంధాలు, వారిపై పెట్టిన అక్రమకేసులు పై నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్లను ప్రభుత్వ కార్మికులుగా గుర్తించాలని అన్నారు. సమాన పనికి సమాన వేతనం కల్పించాలని, 60 సంవత్సరాలు దాటిన ఆశా కార్యకర్తలకు రిటైర్మెంట్ పదవి విరమణ రాయితీలు రూ. 5 లక్షలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు దిద్దే నాగేశ్వరరావు, సిపిఎం నాయకులు బంకూరు నాగేశ్వరరావు,ఆశా వర్కర్ల యూనియన్ నాయకురాలు,పి.పి గౌరీ,(ముదునూరు)వై.జయంతి (పెంటపాడు),ఆశాలు ఏ.నళిని, తదితర ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

### బిజెపిని బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలి



**పెదవేగి,మేజర్ న్యూస్:**గ్రామస్థాయిలో బిజెపి పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోడూరి లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం పెదవేగి మండలం సీతాపురం గ్రామంలో బిజెపి కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ పాలన, కుల పాలన పోవాలని రాష్ట్రంలో బిజెపిని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉన్నారని దానికి అనుగుణంగా ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో తపన చౌదరి చేస్తున్న సేవలు పార్టీకి ఎంతో ఉపయోగపడే విధంగా ఉన్నాయని, దీనికి అనుగుణంగా ప్రతి కార్యకర్త గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పెదవేగి మండలం బిజెపి అధ్యక్షులు పొన్నూరు శంకర్ గౌడ్, పార్లమెంటు నియోజకవర్గ కన్వీనర్ కట్నేని కృష్ణ ప్రసాద్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పి నాగ మోహన్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉండవల్లి వెంకట్రావు, నియోజకవర్గ కన్వీనర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన ఇరువురికి ఆర్థిక సహాయం చేసిన బొలిశెట్టి



**పెంటపాడు, మేజర్ న్యూస్:** ప్రజల కష్టాన్ని తెలుసుకొని సహాయం అందించాలి అని ముందు అడుగు వేయడం లో జనసేన పార్టీ బొలిశెట్టి శ్రీనివాస్ ఎప్పుడూ ముందు ఉంటారు అనే దానికి మళ్ళీ నిదర్శనం. తాడేపల్లిగూడెం నియోజకవర్గ పెంటపాడు మండలం విప్పర్రు గ్రామానికి చెందిన బలిజ రాముకి ఇద్దరు కుమార్తెలు గంగభవాని (25), రమాదేవి(22)లకు ఇటీవల తాడేపల్లిగూడెం కొత్త బ్రిడ్జి మీద లారీ గుద్దడం తో భయంకరమైన ప్రమాదం జరిగిన విషయం తెలుసుకొని ఆ ఆడబిడ్డల తండ్రి సామాన్య ఆటో డ్రైవర్ అవడం తో,పేదరికం తో ఇబ్బంది పడటం తెలియడంతో విప్పర్రు గ్రామ జనసేన ఆధ్వర్యంలో బొలిశెట్టి శ్రీనివాస్ చేతుల మీదుగా 40 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో విప్పరు మరియు తాడేపల్లిగూడెం జనసేన నాయకులు జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

## ఆటో, టాక్సీలపై ఈ-చలానాలను రద్దు చేయాలి



ఏలూరు,మేజర్‌న్యూస్ : ఎ.ఐ.ఆర్.టి.డబ్ల్యూ.ఎఫ్ డిమాండ్ ఏలూరు నగరంలో ఆటోలు, టాక్సీలపై విధించిన ఈ-చలానాలను రద్దు చేయాలని జే.గోపి డిమాండ్ చేశారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో జరిగిన ఏలూరు నగర కమిటీ సమావేశంలో ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎ.ఐ.ఆర్.టి. డబ్ల్యూ.ఎఫ్) ఏలూరు జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి జే.గోపి మాట్లాడారు. ఏలూరు నగరంలో సెన్సార్ కెమెరాలను ప్రభుత్వం సరైన దిశలో అమర్చలేదని, జీబ్రా లైన్ వైలేషన్ పేరుతో అడ్డగోలుగా ట్రాఫిక్ పోలీసు విభాగం ఆటో, ట్యాక్సీ ల పై చలానాలను విధిస్తోందని, ఒక్కొక్క ఆటోపై 300 నుండి 20వేల రూపాయల ఈ-చలానాలు విధించడం దారుణమని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 21 వలన జరిమానాలను అనేక రెట్లు పెంచడం జరిగిందని,ఇది సహేతుకమైన విధానం కాదని ఈ-చలానాల వలన ఆటో,టాక్సీ డ్రైవర్లు వేలాది రూపాయలు నష్టపోతున్నారని, సెన్సార్ సీసీ కెమెరాలను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఈ నెల 12వ తేదీన డ్రైవర్లందరిని సమీకరించి ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ సమావేశానికి బుద్ధ నాగ సూరిబాబు అధ్యక్షత వహించగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ లింగరాజు ఆటో యూనియన్ నాయకులు మెరుగు రాఘవ, చక్రాల అమర్ కుమార్ పాల్గొన్నారు.

# నూజివీడు పట్టణ సి.ఐను సస్పెండ్ చేయాలి

– ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సమావేశం డిమాండ్



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఆశా వర్కర్ల చలో విజయవాడ మహాధర్నా నేపథ్యంలో నూజివీడులో అరెస్టులు చేసి ఆశ వర్కర్లను, సిఐటియు నాయకులను అసభ్య పదజాలంతో దూషించి,ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా అధ్యక్షులు నిమ్మగడ్డ నర్సింహా పై దౌర్జన్యం చేసిన నూజివీడు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పై విచారణ జరిపి సస్పెండ్ చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సమావేశం డిమాండ్ చేసింది. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా సమావేశం స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయం హాలులో సంఘం జిల్లా అధ్యక్షులు నిమ్మగడ్డ నర్సింహా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చలో విజయవాడ మహాధర్నా సందర్భంగా ముందస్తు అరెస్టులు చేశారన్నారు. అరెస్ట్ చేసిన వారిని నూజివీడు సారధి ఇంజనీరింగ్ కాలేజీకి తరలించారని, భోజనాలు చేస్తున్న సందర్భంలో అరెస్ట్ అయిన వారి పేర్లు చెప్పాలని ఒత్తిడి చేశారని చెప్పారు. భోజనాలు పూర్తయిన తర్వాత అందరం చెబుతామని చెబుతుండగా నూజివీడు పట్టణ సి.ఐ మూర్తి భోజనాలు పెట్టకండి,ఆపేయండనీ అసభ్య పదజాలంతో దూషించడం దారుణమని విమర్శించారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కట్టా భాస్కరరావు, జిల్లా కమిటీ సభ్యులు ఘంటా పాపారావు, సున్నా వెంకట్రావు, పి.రాంబాబు,కౌలు రైతుల సంఘం జిల్లా కో కన్వీనర్ వెజ్జు శ్రీరామచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కోడి కత్తి శ్రీనుకు బెయిల్ మంజూరు పట్ల 'దాసరి' హర్షం

**ఏలూరు,మేజర్‌న్యూస్:** తల్లి, సోదరుడు,టిడిపి, వామపక్షాలు, దళిత ప్రజా సంఘాల సుదీర్ఘ పోరాటం ఫలించిందని, కోడి కత్తి కేసులో శ్రీను లభించిందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి దాసరి ఆంజనేయులు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విడుదల చేసిన ఒక ప్రకటనలో గత ఎన్నికల్లో గెలుపు కోసం అన్యాయంగా జనపల్లి శ్రీనుని జగన్ రెడ్డి బలి చేశారని ఆయన ఆరోపించారు. దాదాపు 5 సంవత్సరాలుగా కోర్టుకు వచ్చి సాక్ష్యం చెప్పకుండా దళిత బిడ్డని జైల్లోనే ఊచలు లెక్కపెట్టేలా జగన్ రెడ్డి పన్నిన కుట్రలో భాగంగా తల్లి, సోదరుడు, టిడిపి, వామపక్షాలు, దళిత ప్రజాసంఘాల సుదీర్ఘ పోరాటాల అనంతరం హైకోర్టు బెయిల్ మంజూరు చేయడం పట్ల దాసరి హర్ష వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో గెలుపు కోసం అన్యాయంగా బలహీన వర్గానికి చెందిన కోడి కత్తి శ్రీనుని, సొంత బాబాయిని గొడ్డలి పోటు అబద్ధపు హామీలతో ప్రజలను జగన్ రెడ్డి బలిచేశారని ఒకపక్క నా ఎ ఎస్సీ, నా బిసి, నాముస్లిం,నామైనార్టీలంటూ మొసలి కన్నీరు కారుస్తూ మరో పక్క జగన్ కోర్టుకు వచ్చి సాక్ష్యం చెబితే తన తప్పు తెలిసిపోతుందనే భయంతో అమాయక యువకుడి జీవితాన్ని నాశనం చేసిన జగన్ రెడ్డికి రాబోయే ఎన్నికల్లో దళిత వర్గాలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అధికారులు



**ముసునూరు,మేజర్‌న్యూస్:** మండలంలోని పోలింగ్ కేంద్రాలను మండల స్థాయి అధికారులు, పోలీసు అధికారులతో కలసి శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ సత్యవతి దేవి, డిప్యూటి తహసిల్దార్ ఏమిలి కుమారి లు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాల మేరకు జరగబోయే సార్వత్రిక ఎన్నికల కోసం పోలింగ్ కేంద్రాలను వద్ద ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నిక సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసు సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవలసిన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ముసునూరు ఎస్ఐ వాసు, తదితరులు పాల్గొన్నారు.

## పీవీ నరసింహారావుకి భారతరత్న అవార్డు రావడం పట్ల హర్షం

– ఏలూరు జిల్లా బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షులు వెంకట రామ్ ప్రసాద్



**కైకలూరు, మేజర్ న్యూస్:** మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావుకి భారతరత్న రావటం మన తెలుగువారి అందరికీ పర్వదినం అని జిల్లా బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షులు కీర్తి వెంకటరామ్ ప్రసాద్ పేర్కొన్నారు. మన తెలుగువారైన మాజీ ప్రధాని స్వర్గీయ పాములపర్తి వెంకట నరసింహారావు కి, నేడు భారతరత్న ఇచ్చి గౌరవించిన ప్రధాని నరేంద్ర మోడీకి ముందుగా హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు.. కీర్తి వెంకట రామ్ ప్రసాద్ మాట్లాడుతూ ఆయన జీవితమంతా కాంగ్రెస్ వైపే కంకణం కట్టుకొని పార్టీలో పలు పదవులు అవరోధించారు. ఎమ్మెల్యేగా మంత్రిగా ఈ దేశ ప్రధానిగా చేసినటువంటి వ్యక్తిని ఆ పార్టీ వారు పట్టించుకోకపోవడం శోచనీయం అని అన్నారు. వారి మరణాన్ని కూడా అపహాస్యం చేస్తూ వారి పార్థివ దేహాన్ని ఢిల్లీలో అంతిమ సంస్కారం చెయ్యకుండా,నిబంధనలకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ పంపిస్తే ఇక్కడి పాలకులు వారికి జరగవలసిన అంతిమ సంస్కారం కూడా సరిగ్గా జరిపించని పరిస్థితి ఆనాడు నెలకొంది అన్నారు. కానీ ప్రధాని నరేంద్ర మోడీ వారికి భారత రత్న ఇచ్చి వారిని సత్కరించటం తెలుగు వారందరికీ ఎంతో గర్వకారణం,నేడు తెలుగువారి అందరికీ పర్వదినం ఇలాంటి ఉత్తమమైన వారిని సంస్కరించడం ఒక్క మోడీ కే సాధ్యమని రామ్ ప్రసాద్ కొనియాడారు.

## మార్చి 9న అన్ని కోర్టులలో లోక్ అదాలత్



భీమవరం,మేజర్ న్యూస్ :మార్చి 9వ తేదీన భీమవరం అన్ని కోర్టుల సముదాయాలలో జరుగనున్న జాతీయ లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులకు మరింత త్వరితగతిన సమ న్యాయ అందించడానికి న్యాయవాదులు తమ వంతు కృషి చేయవలసినదిగా కోరుతూ స్థానిక భీమవరం 3వ అధనపు జిల్లా న్యాయమూర్తి పి.శ్రీ సత్యా దేవి శుక్రవారం తన కోర్ట్ హాల్ నందు న్యాయవాదులతో ఏర్పాటు చేసిన సమావేశంలో అన్నారు. కొన్ని అపరిష్కృతంగా ఉన్న కుటుంబ ఆస్తి తగాదాలు,వివాహ సంబంధమైన కేసులు, మోటారు వాహన ప్రమాద భీమా కేసులు, సివిల్ తగాదాలు గుర్తించినట్లైతే, ఆ కేసులలోని ఉభయ పార్టీలకు గూగుల్ మీట్ ద్వారా కౌన్సెలింగ్ ఇచ్చి సమ న్యాయం అందించడానికి ఉమ్మడి జిల్లా శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్‌ని ఉన్నత న్యాయస్థానం నియమించినట్లు,ఈ అవకాశాన్ని తమతమ కక్షిదారులకు తెలియజేయాలని న్యాయవాదులను కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు బి.అప్పల స్వామి, జి.సురేష్ బాబు,డి.ధన రాజు,న్యాయవాదుల సంఘం అధ్యక్షులు ఎం.వెంకట రమణా రావు, జనరల్ సెక్రెటరీ పి. రమేష్ బాబు, ట్రెజరర్ బి.అశోక్ బాబు, ప్యానల్ లాయర్‌లు పాల్గొన్నారు.

## హామీలను నెరవేర్చండి



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** ఆశ వర్కర్లకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట తప్పి అక్రమ అరెస్టులకు పూనుకోవటం సిగ్గుచేటని సిఐటియు మండల కార్యదర్శి చిట్టి బొమ్మ కొండల రావు విమర్శించారు. శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొంటూ అక్రమ అరెస్టులకు నిరసనగా జీలుగుమిల్లి మండలంలోని జీలుగుమిల్లి, కామయ్యపాలెం రాచన్నగూడెం పీహెచ్ సీ లోని ఆశ వర్కర్లుతో కలిసి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. పీహెచ్ సీ ముందు ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశ వర్కర్లు చేపట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని అక్రమ అరెస్టులతో ఆపాలని ప్రయత్నం చేశారని ఎక్కడకక్కడే పోలీస్ స్టేషన్ లు అన్ని ఆశ వర్కర్ లతో నింపేశారని మండిపడ్డారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని ముఖ్యమంత్రి అక్రమ అరెస్టులు చేసే హక్కు ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. ఆశ వర్కర్లపై ధమనకాండ సృష్టించిన ప్రభుత్వం వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్తశుద్ధి ఉంటే ఆశా వర్కర్ లకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని కోరారు. జగన్మోహన్ రెడ్డి దగ్గర చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ యూనియన్ నాయకులు బొంతు శోభారాణి, పాలకొల్లు రమణ మూడు పి ఎస్ సి ల ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# 6వ డివిజన్‌లో సమస్యలపై బహిరంగ చర్చకు సిద్ధమా?



**ఏలూరు కార్పొరేషన్,మేజర్ న్యూస్:** ప్రతి ఒక్క సమస్యపై స్పందిస్తున్నారని, ఇది ఓర్వ లేక అధికార పార్టీకి చెందిన కొంతమంది నాయకులు 6 వ డివిజన్ కార్పొరేటర్ సుంకర చంద్రశేఖర్ నిరాధారమైన ఆరోపణలు జనసేన ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు పై చేస్తున్నారని ఏలూరు జనసేన నాయకులు మండిపడ్డారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జనసేన నాయకులు నగిరెడ్డి కాశీ నరేష్,వీరంకి పండు మాట్లాడుతూ మా ఇంచార్జీ పై 6 వ డివిజన్ కార్పొరేటర్ సుంకర చంద్రశేఖర్ బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు. జనసేన తెలుగుదేశం పార్టీల మీద అవాకులు చవాకులు పేలడం మానుకోవాలని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నామని అన్నారు. గడిచిన నాలుగున్నర సంవత్సరాలలో ప్రశాంతంగా ఏం చేశారని నిలదీశారు. ఈ నాలుగున్నర సంవత్సరాల కాలంలో వచ్చిన నిధులు ఏమైపోయాయి అంటూ మీరు ఏం అభివృద్ధి చేశారో లేక ఆళ్ళనాని గ్యారేజ్లో ప్యాచ్ వర్క్ చేశారా అంటూ విమర్శించారు. ఈ నాలుగు సంవత్సరాలలో చాటుపర్రు రోడ్లోని ఫిలాస పేట రోడ్ లో రోడ్డు అధ్వాన్నంగా ఉన్నాయని ఎన్నో సార్లు మీవద్ద మొరపెట్టుకున్నా అంతా శూన్యంగా మారింది .మేము జనసేన పార్టీ తరపున నిరశన చేస్తే మీరు రోడ్లు వేశారు. స్థానికులు ఎన్నోసార్లు రోడ్లకు అడ్డంగా పడుకుని నిరసన తెలియజేశారు కదా.. మీ డివిజన్ కార్పొరేటర్ గా మీకు గుర్తు లేదా. అని ప్రశ్నించారు. మీడియా సమావేశంలో జిల్లా సంయుక్త కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ గుప్తా, ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, ఫ్యాన్స్ ప్రెసిడెంట్ దోసపర్తి రాజు, మీడియా ఇంచార్జీ జనసేన రవి, కోశాధికారి పైడి లక్ష్మణరావు, నాయకులు రెడ్డి గౌరీ శంకర్,బోండా రాము నాయుడు,బుద్ధా నాగేశ్వరరావు, సత్యనారాయణ, బెజవాడ నాగభూషణం,గాయత్రీ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో పెరగనున్న శారీరక దారుఢ్యం





**యలమంచిలి, మేజర్ న్యూస్:** మండలం కలగంపూడి గ్రామంలో వీజీ రాజు స్పోర్ట్స్ గేమ్ ను పాలకొల్లు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు చేతుల మీదుగా శుక్రవారం ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సైతం ఇటువంటి అధునాతన స్పోర్ట్స్ రావడం క్రీడాకారులకు శరీర ధారుఢ్యం పెరుగుతుందని అన్నారు , ఈ కార్యక్రమంలోయలమంచిలి మండలంకన్వీనర్ పొత్తూరి బుచ్చిరాజు గుంటూరి నాగరాజుగారు ఎం.లక్ష్మణ రాజు, శ్రీనివాస్ రాజు ,పొత్తూరి ప్రసాద్ రాజు, గుబ్బల వంగరావు, కౌరు శ్రీనివాస్ వలవాల రవిరావు మొదలుగు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీరామ నిత్య జపంతో మానసిక వికాసం

శ్రీశ్రీశ్రీ వాసుదేవ గురుస్వామి



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** లోక కళ్యాణార్థం పుణ్యక్షేత్రానికి పాదయాత్రలు చేయడం ప్రజల్లో ధార్మిక చైతన్యం కోసం శ్రీరామ్ అనే శబ్ద వాచకం నిత్యం జపం చేయడం వలన మానసిక వికాసం శ్రీరాముని యొక్క దివ్య ఆశీస్సులు లభిస్తాయి అని శ్రీశ్రీశ్రీ వాసుదేవ గురుస్వామి పేర్కొన్నారు. కాకినాడ అచ్చంపేట నుంచి నాలుగో తేదీన శ్రీ వాసుదేవ గురుస్వామి యొక్క ఆధ్వర్యంలో 350 మంది మహిళలు యువకులు వృద్ధులు శ్రీ సీతారామచంద్రస్వామి దివ్య రథోత్సవ పాదయాత్రగా భద్రాచలం కు బయలుదేరగా ఆరవ రోజున జీలుగుమిల్లి మండలం లక్ష్మీపురం ఆంజనేయ స్వామి విగ్రహం వెనుక శివాలయం వద్ద దర్భ గూడెం సొసైటీ అధ్యక్షులు కొల్లూరి రాంబాబు ఆధ్వర్యంలో 350 మంది రామభక్తుల పాదయాత్రికులకు భోజన ప్రసాదములు వసతిని ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమంలో అన్న ప్రసాదము దాత కొల్లూరి రాంబాబు, చౌదరి రెడ్డి,అక్కిరెడ్డి ప్రసాదు, అంబటి పుల్లారెడ్డి, సింగులూరి పార్థసారథి,ఎర్రమల్ల సత్యనారాయణ, చంటయ్య, గుర్రాల సురేష్‌లు పాల్గొన్నారు. భద్రాచలం పాదయాత్రికులకు జీలుగుమిల్లి సెంటర్లో బిజెపి నాయకులు కక్కిరాల అప్పారావు తేనీరు అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేదుల జనార్దన్ రావు పాల్గొన్నారు.

# చురుకుగా అతి రుద్ర మహా యోగ ఉత్సవాలకు ఏర్పాట్లు





**పోడూరు ,మేజర్ న్యూస్:** కవిటం గ్రామంలో శ్రీ సహస్ర చండీ సహిత మహాసౌర పూర్వక చతుర్వేద స్వాహాకార సహిత దశమహా విద్యా పూర్వక అతి రుద్ర మహాయాగ మహోత్సవాలకు ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. కవిటం సెంటర్ సమీపంలో పాలకొల్లు- మార్టేరు రహదారి పక్కనే 10ఎకరాల సువిశాలమైన ప్రదేశంలో పెనుమంట్ర మండలం నెలమూరు గ్రామానికి చెందిన శ్రీ ఉమా రామలింగేశ్వర ట్రస్ట్, శర్వాణి స్కూల్ ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదీ నుంచి 24వ తేదీ వరకు ఈ యాగ మహోత్సవాలు నిర్వహించనున్నారు. యాగ మహోత్సవాల్లో భాగంగా ప్రతిరోజు వివిధ పూజ కార్యక్రమాలు, కళ్యాణ మహోత్సవాలు కూడా జరుగుతాయి. అతిరుద్ర మహాయాగం, పూజా కార్యక్రమాల కోసం భారీ యాగశాలను నిర్మించారు. ఆ ప్రాంగణంలో విశాలమైన చలువ పందిరిలు వేశారు. 14 రోజులపాటు జరిగే ఈ యాగ మహోత్సవాల్లో పలువురు ప్రముఖులు, ఆధ్యాత్మిక వేత్తలు, ప్రవచనకర్తలు పాల్గొంటారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త జంధ్యాల శ్రీనివాస్ సుబ్రమణ్య శర్మ(నెలమూరు శర్మగారు) , సొసైటీ చైర్మన్ కర్రి శ్రీనివాసరెడ్డి, సత్తి మురళీకృష్ణ రెడ్డి, పడాలవెంకట సత్యనారాయణ రెడ్డి (అబ్బు), మండ కాశీ విశ్వనాథరెడ్డి, గాదె శ్రీనివాసరావు, గాదే భద్రియ్య, సత్తి రామచంద్రా రెడ్డి, మేడపాటి తమ్మిరెడ్డి,గుడిమెట్ల కనకా రెడ్డి, కర్రి రామిరెడ్డి, మేడపాటి రామిరెడ్డి తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. లోక కళ్యాణం కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అతిరుద్ర మహా యాగ మహోత్సవంలో భక్తులంతా భారీ సంఖ్యలో పాల్గొని సకల దేవతల అనుగ్రహాన్ని, సకల శుభాలు పొందాలని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త నెలమూరు శర్మగారు, యాగదాతలు ఆహ్వానిస్తున్నారు.

## భక్తి శ్రద్ధలతో వైభంగా శ్రీమావుళ్ళమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు



**భీమవరం,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన గ్రామ దేవత భీమవరం పట్టణ ఇలవేల్పు శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి 60వ వార్షిక జాతర మహోత్సవాలు నెల రోజులు పాటు ఘనంగా నిర్వహించారు. సుమారు కోటి రూపాయల వ్యయం తో నీరిల్లి కూరగాయల పండ్ల వర్తక సంఘం ఉత్సవ కమిటీ, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారు సర్వజగత్తుకు ఆకలి తీర్చే అన్నపూర్ణాదేవిగా చివరి రోజున భక్తులకు దర్శనమిస్తున్నారు. వార్షిక మహోత్సవాలు చివరి రోజు శుక్రవారం సుమారు లక్ష మందికి అఖండ అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారికి మహా కుంభ నివేదన ప్రత్యేక పూజలు చేసి అఖండ అన్న సమారాధనను ప్రారంభించారు. నెల రోజులు పాటు అమ్మవారి సన్నిధిలో ఉన్న లడ్డు ప్రసాదాన్ని 1 లక్ష 60 వేల రూపాయలకు ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ యూత్ దక్కించుకున్నారు. ఈ అఖండ అన్న సమారాధన కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి వేలాదిగా భక్తులు తరలివచ్చి అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ మావుళ్ళమ్మ 60వ వార్షిక జాతర మహోత్సవాలలో నీరిల్లి కూరగాయల పండ్ల వర్తక సంఘం వారు ఎంతో వ్యయ ప్రయాసలతో 60 సంవత్సరాలుగా ఈ వార్షికోత్సవాలను లక్ష మందికి అఖండ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

## ప్రమాదానికి గురైన కార్యకర్తలకు పరామర్శ

టిడిపి నాయకులు ముప్పిడి సురేష్ రెడ్డి



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్:** మండలంలోని దర్భ గూడెం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్తలు ఇటీవల ప్రమాదానికి గురైన మోయ్యటి జాను, జాల వెంకటేష్, జాల సత్తియాలకు గ్రామ టిడిపి నాయకులు ముప్పిడి సురేష్‌రెడ్డి బాధితుల ఇంటికి వెళ్ళి బాధితులను కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ అవసరాలు నిమిత్తం ఒక్కొక్కరికి రూ.2 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భాన్ని ఉద్దేశించి ముప్పిడి సురేష్ రెడ్డి మాట్లాడుతూ టిడిపి కార్యకర్తలకు అన్నివేళలా తోడుగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాయల ఏసు, బచ్చు వీరస్వామి, కలపాల శ్రీను, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో పల్లెకు పోదాం



**కుకునూర్.మేజర్ న్యూస్ :** భారతీయ జనతాపార్టీ అధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న పల్లెకు పోదాం కార్యక్రమాన్ని విజయవంతం చేయటానికి మండల ఇంచార్జి గా,ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొడియం శ్రీనివాసరావు భాద్యలు స్వీకరించారు. ఇందులో భాగంగా కుక్కునూరు బీజేపీ కార్యాలయంలో ఆపార్టీ మండల అధ్యక్షులు తూము వెంకటేశ్వరరావు ఆధ్వర్యం లో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఈ నెల 10,11,12,న మండల వ్యాప్తంగా జరిగే పల్లెకు పోదాం కార్యక్రమంలో బీజేపీ నాయకులు,కార్యకర్తలు ప్రతీ ఒక్కరు ఒక గ్రామానికి వెళ్లి ఆ గ్రామంలో ఉన్నటువంటి ప్రతిభావంతులైన వారిని కలసి భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలను వివరించి,కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అందించిన వివిధ పథకాలను కరపత్రంలో ద్వారా వివరించాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా ప్రతీ పల్లెకు బీజేపీ,గడప గడపకు కమలం అనే నినాదంతో బీజేపీ కార్యకర్తలు ప్రతీ ఇంటికి వెళ్లి మరలా మోడీ ప్రభుత్వం కేంద్రంలో ఎందుకు రావాలి అనే విషయాన్ని వివరించాలని,అలాగే రాష్ట్రంలో కూడా బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే విధంగా ప్రజల్ని చైతన్య పరచాలని మొడియం శ్రీనివాస్ వివరించారు. ఈ కార్యక్రమానికిఏలూరు పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి,బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామంజనేయ చౌదరి(తపన)కుక్కునూరు మండలంలోని దాచారం పంచాయితీ లో పల్లెకు పోదాం అనే కార్యక్రమంలో పాల్గొంటారని మొడియం శ్రీనివాస్ తెలిపారు. ఇందులో భాగంగా కుక్కునూరు మండల బీజేపీ కార్యాలయ ప్రారంభోత్సవం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,మండల పల్లెకు పోదాం ఇంచార్జి మొడియం శ్రీనివాసరావు,మండల అధ్యక్షులు తూము వెంకన్న,వేలేరుపాడు అధ్యక్షులు ములకలపల్లి నరసింహారావు,జిల్లా కార్యదర్శి వరలక్ష్మి,బిసి జిల్లా నాయకులు వీరాచారి,మండల ఉపాధ్యక్షులు దుద్దుకూరి కృష్ణార్జునరావు,మండల ప్రధాన కార్యదర్శి వెలకం బాలక్రిష్ణ,తపన ఫౌండేషన్ ఇంచార్జి గంగాదరి రామకృష్ణ,బిట్టా అప్పారావు, కేసుపాక శ్రీను,నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.2

## విద్యార్థులకు నులిపురుగుల మందులు పంపిణీ



**మునునూరు,మేజర్‌న్యూస్:** నులిపురుగుల దినోత్సవాన్ని సందర్భంగా మండలంలోని పాఠశాలల్లోని విద్యార్థిని, విద్యార్థులకు ఎంపిడిఓ సత్యవతి దేవి శుక్రువారం నులిపురుగుల మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలను రక్తహీనత నుండి కాపాడడానికి ప్రభుత్వ చేపట్టిన కార్యక్రమం అని, ఈ నులిపురుగుల మందులను ప్రతి విద్యార్థిని, విద్యార్థులు, చిన్న పిల్లలు వేసుకోవాలన్నారు. దీంతో పిల్లలకు రక్తహీనత నుండి రక్షించ వచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.